నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలను జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

నేడు కూకట్‌పల్లికి జోనల్ కమిషనర్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ సోమవారం విధుల్లోకి రానున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల గత రెండు వారాలుగా ఆయన సెలవులో ఉండటంతో శేరిలింగపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. దీంతో కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ముఖ్యమైన అభివృద్ధి పనుల కోసం జడ్సీ అనుమతి తప్పని సరికావడంతో ఆయన రాక కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. దీంతో సెలవులో ఉన్న జడ్సీ ఫిబ్రవరి 2వ తేదీతో గడువు ముగియడంతో 3న బాధ్యతలు స్వీకరిస్తారా లేక మరోసారి సెలవు తీసుకుంటారా అన్నది తెలవాల్సి ఉంది.

నేడు సామూహిక అక్షరాభ్యాసం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వసంత పంచమి సందర్భంగా సోమవారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు మెండే రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రముఖ పురోహితులతో అక్షరాభ్యాసం నిర్వహించి, విద్యార్థులకు బాసరలో శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేసిన కుంకుమ, అమ్మవారి ఫోటో అందిస్తామని పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లోని చిన్నారుల తల్లిదండ్రులు 30 నెలలు నిండిన పిల్లలను ఈ కార్యక్రమానికి తీసుకురావచ్చన్నారు. వివరాలకు 6303007158, 9177519634లో సంప్రదించవచ్చు.

'మోదీ మెప్పు కోసం భజన చేయడం సరికాదు'

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని పీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ అన్నారు. ఈ మేరకు 2025-26 బడ్జెట్‌పై రాష్ట్రంలో ఉన్న కేంద్రమంత్రులు ఇది అద్భుతం, అమోఘం అంటూ మోదీ మెప్పుకోసం ప్రకటనలు చేయడం తప్ప ప్రజలకు ప్రయోజనం ఎలా చేకూరిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. 23 రకాల పంటలకు కనీస మద్దతు ప్రస్తావనే లేదు. ఇది బీహార్ బడ్జెట్‌లా ఉందని ఆయన అన్నారు.

లక్ష్మీనరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే



యాదగిరిగుట్టలో స్వామివారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం తీసుకుంటున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: జనవరి 2(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషారావు దర్శించుకున్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక



ఎన్నికలో విజయం సాధించిన మాధవచారిని అభినందిస్తున్న సభ్యులు

అల్లాపూర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికలు ఆసక్తికరంగా ముగిశాయి. ఆది నుంచి పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో విజేత మాధవ చారి 5 ఓట్ల తేడాతో ప్రత్యర్థి ఆకుల వెంకటేశ్‌పై విజయం సాధించారు. ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్న కాలనీ సంక్షేమసంఘం ఎన్నికల్లో మొత్తం సభ్యుల సంఖ్య 221. పోలైన ఓట్ల సంఖ్య 200. కాగా విజేత మాధవచారికి 102, ప్రత్యర్థి ఆకుల వెంకటేశ్‌కు 97 ఓట్లు పోలయ్యాయి. ఒక్క ఓటు చెల్లకుండా పోయిందని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. కాలనీ వాసులు తను ఇచ్చిన బాధ్యతను ఆశించిన విధంగా నెరవేరుస్తానన్న మాధవ చారి, గతంలో కూడా సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా చేసిన అనుభవం ఉందని, సభ్యులంతా ఓకే కుటుంబంలా కలసిమెలసి ఉంటామన్నారు. ఇదిలా ఉండగా తన మీద నమ్మకంతో సుమారు సగం సభ్యులు తనకు ఓటు వేశారని, కాలనీ సంక్షేమానికి తన వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని ఆశావహ దృక్పథంతో ఆకుల వెంకటేశ్ అన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ రోజాదేవి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ హోలిస్టిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కమల ప్రసన్ననగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో కాలనీ వాసులతో కార్పొరేటర్ రోజా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ, 2డికో, ఈసీజీ, ఐచెకప్, డెంటల్ చెక్‌అప్, జనరల్ చెకప్‌లను వైద్యులు శిబిరంలో నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు.

త్యాగాల తల్లి రమాబాయి అంబేడ్కర్‌కు నివాళి

కూకట్‌పల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): త్యాగాల తల్లి రమాబాయి అంబేడ్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వారం అంబేడ్కర్ మాలధారణ నేటితో 400 వారాలు పూర్తయినట్లు తెలిపారు. మాలధారణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



మూసాపేటలో రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి మాల వేసిన కాలనీవాసులు

కోరిన కోర్కెలు తీర్చే వేంకటేశ్వరస్వామి

భక్తుల సహకారంతో అంచలంచెలుగా అభివృద్ధి
రేపటినుంచి 9వరకు ప్రశాంత్‌నగర్ వెంకన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలు



కూకట్‌పలి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): నాలుగువైపుల మాడ వీధులు.. ఎదురుగా గోశాల.. 5 అంతస్థుల మహాగోపురం మహాద్వార నుండి లోపలికి వెళ్లడంతోనే ఈశాన్యంలో చక్రతీర్థం కోసం ఏర్పాటు చేసిన చిన్నపాటి కోనేరు.. పక్కనే యజ్ఞశాల.. సమీపంలోనే ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణం కోసం ఏర్పాటు చేసిన అతి పెద్ద మహాకల్యాణ మండపం దర్శనమిస్తాయి. సుమారు అర ఎకరా స్థలంలో నిర్మించిన దేవాలయ ప్రహరీకి వేసిన రంగులు ఆలయానికే ప్రత్యేక ఆకర్షణను తీసుకువచ్చాయి. స్వామి వైకుంఠం నుంచి వేంకటేశ్వర అవతారం వరకు జరిగిన ఇతివృత్తాంతం భావితరాలకు తెలిసేలా వేసిన (పెయింటింగ్) దేవతల బొమ్మలు ఆలయానికే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆలయంలో కొలువుతీరిన ప్రసన్న వేంకటేశ్వస్వామి ఒకవైపు అలివేలు మంగదేవి మరోవైపు గోదాదేవి, అటు పక్కనే అల్వార్‌లు.. దక్షిణముఖంతో దర్శనమిస్తున్న క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామి విగ్రహాలు ఆలయంలో కొలువుదీరి ఉన్నాయి. దశావతారాలు ప్రహరీ గోడలో దర్శనమిస్తున్నాయి. విశ్వక్‌సేన, నాగదేవతలు ఎన్నో ప్రత్యేకతలున్న దేవాలయం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో నెలకొని ఉంది.

ఆలయ చరిత్ర

1988లో పుష్పక్ కో ఆపరేటివ్ సొసైటీ వారు హుడా లే అవుట్‌తో 28 ఎకరాల్లో ప్రశాంత్‌నగర్ కాలనీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. కాలనీసభ్యులు తొలుత ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వేంకటేశ్వర స్వామి దేవాలయం కట్టాలని నిర్ణయించుకుని 2004లో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమై 2005, ఫిబ్రవరి 18న స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు.

ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న భక్తులు

ప్రశాంత్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు లేకపోవడంతో అలివేలు మంగమ్మ, గోదాదేవి, అల్వార్‌లు ఆలయంలో ఏర్పాటుచేయాలని 2010లోనే దానికనుగుణంగా ప్రణాళికలు మొదలుపెట్టారు. 2013లో పనులు ప్రారంభమయ్యేసరికి భక్తులు కూడా తమవంతు సహకారం అందించారు. 2019లో ప్రారంభమైన మహాగోపురం భక్తులు, దాతలు కలిసి మూడంతస్థులు అనుకున్న మహాగోపురం ఏకంగా 5 అంతస్థులతో పూర్తిచేశారు.





ప్రసన్న వేంకటేశ్వరదేవాలయ ఐదు అంతస్థుల మహాగోపురం

విశ్వక్సేనాపూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఈనెల 4 నుంచి 9వరకు జరిగే ప్రసన్నవేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు 4వ తేదీన ఉదయం 6గంటలకు విశ్వక్సేనా పూజతో ప్రారంభమవుతాయి. 5న గోపూజ, యాగశాల ప్రవేశం, చతుర్థస్థానార్చన, 6న ఆదిత్య హృదయ స్తోత్రహవనం, శుక్రవారం వేంకటేశ్వరస్వామి కల్యాణం, శనివారం మహాసుదర్శన హవనం, ఆదివారం పూర్ణహుతి, తీర్థాగోష్ఠితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

- అర్చకులు వేణుగోపాల్

భక్తుల సహకారంతోనే అభివృద్ధి



20 ఏళ్ల క్రితం దేవాలయం నిర్మాణం కోసం కాలనీవాసుల సంకల్పంతో ఆలయ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు బ్రహోత్సవాలకు హాజరుకావాలని కోరుతున్నాం.

- జీడీ రామారావు, ఆలయ చైర్మన్

నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

ఆధ్యాత్మిక గురువు దైవజ్ఞశర్మ

హైదర్‌నగర్, ఫిబ్రవరి2(ఆంధ్రజ్యోతి): తెలుగువారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దైవజ్ఞశర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్ నాలుగో సీజన్‌లో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్‌లోని రుహాని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవజ్ఞశర్మ హాజరయ్యారు. చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. దైవజ్ఞశర్మ మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీలోని చిన్నారులందరూ తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




చిన్నారులతో దైవజ్ఞశర్మ

కనకదుర్గమ్మపై పాట ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హాస్యబ్రహ్మగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ పాత్రికేయుడు శంకర నారాయణ కనకదుర్గమ్మపై విశేషమైన భక్తితో వీనుల విందైన చక్కటి పాటను రాశారని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అన్నారు. ఇదే కాకుండా శంకర నారాయణ అనేకమంది దేవుళ్ల మీద 35 శతకాలు రాశారన్నారు. శంకరనారాయణ కనకదుర్గమ్మ మీద రాసిన పాట ఆడియో సీడీని త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

జనార్దనమూర్తి మాట్లాడుతూ, ఈ పాటకు పాటల రచయిత, స్వరకర్త రాయా రావు విశ్వేశ్వర్‌రావు స్వరకల్పన చేసి అద్భుతంగా గానం చేశారని అభినందించారు. శంకరనారాయణ మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అంటే తనకు ప్రత్యేకమైన భక్తి ప్రపత్తులున్నాయన్నారు. పాటను మనస్సుకు హత్తుకునేలా రాయా రావు విశ్వేశ్వర్‌రావు స్వరపరచి భక్తి పరవశం పొందేట్లు గానం చేశారన్నారు. ఇందుకు దోర్బల లిఖిత్ మంచి సంగీతం అందించారన్నారు. కార్యక్రమంలో గుండవ రపు గీతాదేవి, పేరి అన్నపూర్ణ, శ్రీరామ్ పాల్గొన్నారు.



ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న జనార్దనమూర్తి, శంకరనారాయణ తదితరులు

అనస్థీషియాలజిస్టులు నైపుణ్యంగల వైద్యులు

- మార్చి 22, 23 తేదీల్లో ప్రథమ సమావేశం
- సాప్పా అధ్యక్షుడు సత్యనారాయణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అనస్థీషియాలజిస్టు చాలా నైపుణ్యం కల వైద్యులు, చాలా దేశాల్లో వారికి మంచి గుర్తింపు ఉంది. సమర్థులైన వైద్యులుగా పరిగణిస్తారు. కానీ మనదేశంలో అలా పరిగణించడం లేదని, ఎందుకు ఆ దిశగా దృష్టి సారించడం లేదని సొప్పా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ నూతుల పేర్కొన్నారు. మొదటి సొసైటీ ఆఫ్ పీరియాపరేటివ్ ఫిజీషియన్ అనస్థీషియాలజిస్ట్స్ (సొప్పా) సభ్యుల సమావేశం బేగంపేటలోని అనంత పునరావాస కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. మత్తుమందు ఇచ్చే వైద్యుడిని పూర్తి సమర్థుడైన వారిగా పరిగణిస్తారన్నారు.

అనస్థీషియా రంగంలో విస్తృతమైన శిక్షణతో పూర్తి అర్హత కలిగిన వైద్యులని, ముఖ్యమైన సంకేతాలను పర్యవేక్షించడం ద్వారా శస్త్రచికిత్స సమయంలో రోగి వైద్య పరిస్థితిని నిర్వహించడానికి వారిని అనుమతిస్తుందన్నారు. శస్త్ర చికిత్స ప్రక్రియ సమయంలో నొప్పి నిర్వహణలో ప్రత్యేకత కలిగిన వైద్యులన్నారు. ఒక అనస్థీషియాలజిస్టు శస్త్రచికిత్సకు ముందు, తర్వాత రోగి సంరక్షణను నిర్వహించే ఒక పీరియోపరేటివ్ వైద్యుడని, పీరియాపరేటివ్‌లో రోగి మొత్తం వైద్య నిర్వహణకు వారు బాధ్యత వహిస్తారని అన్నారు. రోగుల సంరక్షణకు తాము కూడా సమానంగా బాధ్యత వహిస్తామన్నారు. సొసైటీని నమోదు చేశామని, మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని డాక్టర్ రాజనర్సింగ్‌రావు తెలిపారు. సొప్పా, ఏఐజీ సంయుక్తంగా మార్చి 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో ప్రథమ పీరియాపరేటివ్ మెడిసిన్ కాన్క్లేవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు వేల మందికి పైగా అనస్థీషియాలజిస్టులు, భారతదేశంలో లక్ష మంది ఉన్నారన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ 30 వేల మంది సభ్యులను కలిగి ఉన్నారని తెలిపారు. ఇది చాలా ముఖ్యమైన, క్లిష్టమైన వైద్య రంగమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు రాజా నర్సింగ్‌రావు, కళ్యాణి, ఎం చంద్రశేఖర్, ఆర్ గోపీనాథ్, పి.సురేంద్ర, మణిమాలరావులతో కలిసి ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) కి విజ్ఞప్తి చేశారు.



బేగంపేటలోని అనంత పునరావాస కేంద్రంలో సొప్పాలో పాల్గొన్న సభ్యులు

పని కోసం ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యం



రష్మీ(ఫైల్)

గాజులరామారం ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కంపెనీలో పని చేసేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం, రామగిరి గ్రామానికి చెందిన రష్మీ ఆనంద్ (26)కు అమ్మోయో ఆనంద్‌తో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. అయితే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో సూరారం పాండుబస్తీ సాయిబాబానగర్‌లో నివాసం ఉంటున్న అన్న రాజమాలి ఇంటికి రష్మీ ఆనంద్ గత నెల వచ్చింది. అయితే వాళ్ల అమ్మతో కలిసి జీడిమెట్ల పారిశ్రామికవాడలో ప్రైవేట్ కంపెనీలో పనికి వెళ్తుంది. జనవరి 30న పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో అన్న రాజమాలి చుట్టుపక్కల ఆరాతీసినా, సొంత గ్రామంలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): శాతవాహననగర్, హైదర్‌నగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శాతవాహననగర్, హైదర్‌నగర్ గ్రామం, గౌతమినగర్, శ్రీనివాస్ కాలనీ లేక్‌వ్యూ కాలనీ, శుభోదయ కాలనీ, వర్‌టెక్స్ విల్లాస్, హెచ్‌ఎంటీ హిల్స్, జెఎన్‌టీయూ పోలీస్‌స్టేషన్, జలవాయువిహార్, అడ్డగుట్టలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జిమిర్చి రూ.28, కాకరకాయ రూ.31, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.50, క్యారెట్ రూ.20, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.40, గోరుచిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.20, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.24, కీర రూ.23, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.34, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.200, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.1000, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.70, లోబా రూ.25, ఆ కాకర కాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలని, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ (రంగధాముని చెరువు) ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. శనివారం అర్ధరాత్రి దాటాక, తెల్లవారితే ఆదివారం, ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో రాజశేఖర్ (39) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎర్రగడ్డలోని హేమావతి నగర్‌కు చెందిన రాజశేఖర్ తాగుడుకు బానిసై రోడ్ల వెంట సంచరిస్తూ ఉండేవాడని, భార్యను వదిలేసి ఒంటరిగా మూసాపేట ప్రాంతంలో నివాసం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఎర్రగడ్డలోని హేమావతి నగర్‌లోని అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.



ఘటన స్థలంలో మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

సూర్యతేజ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదం

బాలానగర్ ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గాంధీనగర్ సూర్యతేజ ఇండస్ట్రీలో ఆదివారం రాత్రి షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు జీడిమెట్ల, సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సనత్‌నగర్ జీడిమెట్ల ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగక పోయినప్పటికి ఐరన్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ కావడంతో ఎంతో కొంత నష్టం జరిగి ఉండ వచ్చునని కంపెనీ నిర్వాహకులు చెప్తున్నారు. బాలనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కాగా సంఘటనకు సంబంధించిన న్యూస్ కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ప్రతినిధులపై కొందరు దురుసుగా ప్రవర్తిస్తూ ఫొటోలు వీడియోలు తీయవద్దని అడ్డుకోవడంతో మీడియా ప్రతినిధులు అసహనానికి గురయ్యారు. ఘటన స్థలానికి సమీపంలో అక్రమంగా కెమికల్ డ్రమ్ములను స్టోర్ చేసి ఉన్నం దున ఆ విషయం బయటపడుతుందని మీడియా ప్రతి నిధులను అడ్డుకున్నట్లు తెలిసింది.

తొలగించని స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదం

నత్తనడకన అభివృద్ధి పనులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి2 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులు నత్తనడకగా సాగుతున్నాయి. జోన్ పరిధిలోని రోడ్ల విస్తరణ, చౌరస్తాల అభివృద్ధి పనులు మూడు నెలలుగా మందగించాయి. విస్తరణ పనులతో రోడ్డుకు మధ్యలో వచ్చిన విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉంది. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఉదయం, సాయంత్రం కార్యాలయాలకు వెళ్లే సమయంలో రోడ్లపై గంటల తరబడి వాహనాల రద్దీ ఉంటోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రధాన రహదారులపై ఉన్న కూడళ్ల వద్ద రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు నెమ్మదిగా సాగుతుండడంతో పాటు, అసంపూర్తిగా రోడ్లు వేయడం వల్ల మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదాహరణకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ముందు పాతముంబాయ్ రహదారిపై గల మసీద్ బండ చౌరస్తాలో విస్తరణ పనులు జరుగుతున్నాయి. పనులు చేపట్టి సుమారు మూడు నెలలు గడుస్తున్నా పూర్తికాలేదు. వేసిన రోడ్డు కూడా అసంపూర్తిగా వేయడం, రోడ్డుపై కంకర కుప్పలు ఉండటం వల్ల వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు.


రోడ్డుకు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు

అడ్డుగా ఉన్న స్తంభాల తొలగింపేదీ?

విస్తరణ పనులు చేస్తున్న అధికారులు రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ హైటల్బేజీ స్తంభాలను మాత్రం తొలగించలేదు. ఆదమరిస్తే విద్యుత్ స్తంభాలను ఢీకొట్టి ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని పక్కకు తొలగించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

త్వరలోనే తొలగిస్తాం

త్వరలోనే విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపడతారు. ఇటీవలే విద్యుత్‌శాఖ టెండర్లు పిలిచినట్లు తెలిసింది. త్వరలో పనులు ప్రారంభిస్తారు.

\- ఆనంద్, శేరిలింగంపల్లి డీఈ

సమన్వయలోపమే శాపం!

జోనల్ కార్యాలయం ముందు రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడానికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపమే కారణమని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డును వేసి చేతులు దులుపుకున్నారు. విద్యుత్ అధికారులు రోడ్డు మధ్యలోకి వచ్చిన విద్యుత్ స్తంభాలు తొలగిస్తే సరిపోతుంది. వారు ఆ పనులు చేలేదు. ఇదే వాహనదారులకు శాపంగా మారింది. నిత్యం వాహన దారులు అష్టకష్టాలు పడుతున్నారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా వారి నుంచి ఎటువంటి స్పందనా లేదు.

ఆలయాల్లో సరస్వతీ పూజలు

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): శ్రీ పంచమి పర్వదినం సందర్భంగా ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని పలు ఆలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను దేవాలయ ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విశేష ఫల పంచాంమృతాభిషేకం, కుంకుమార్చనలు, సహస్రనామ పారాయణం, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.


లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి జరిగిన విశేష పూజ

నేడు అక్షరాభ్యాసాలు

శ్రీ పంచమి సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లోని జ్ఞానసరస్వతీ అమ్మవారి ఆలయంలో నేడు విశేష కార్యక్రమాలు జరుగనున్నాయి. 8 నుంచి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు, విద్యాభ్యాస అంకురార్పణలు నిర్వహించనున్నారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, అనంతరం హంస వాహనంపై అమ్మవారి ద్వాదశ ప్రదక్షిణలు తదితర పూజలు నిర్వహించనున్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం

కాలనీలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం షష్ఠి మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఉదయం సుబ్రహ్మణ స్వామికి విశేష ఫల పంచామృతాభిషేకం, అర్చనలు, సాయంత్రం స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.


పూజల్లో పాల్గొన్న మహిళలు

బెంగాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బెంగాలీ సాంప్రదాయ దుస్తులు.. వేషధారణలు, ఆట పాటలు.. సంస్కృతి నడుమ బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో కమ్యూనిటీ సెంటర్ ఆదివారం పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భెల్ పరిశ్రమలో పనిచేస్తున్న బెంగాలీ ఉద్యోగులందరూ మహోత్సవంలో పాల్గొన్నారు. సరస్వతీ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. విద్యార్థులు శ్లోకాలను చదవగా, సరస్వతీ దేవికి పుష్పార్చన చేశారు. కార్యక్రమంలో భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబీ రాజా సరస్వతీ దేవికి పూజలు చేశారు. దేశం నలుమూలల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన కార్మికులు వారివారి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ఆయా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు దిలీప్ కుమార్ హాల్దార్, ప్రణబ్ టీకాదార్, పలువురు భెల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): చిన్నారుల శక్తికి అనుగుణంగా ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రోత్సహించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గల భెల్ ఎంఐజీకాలనీలోని శ్రీవాణీ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన క్రీడా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విజయాలకు చదువు అడ్డంకికాదని నిరూపించాలని, క్రీడాకారులకు ప్రోత్సాహమే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, సొసైటీ అధ్యక్షుడు వెంకట్‌రావు, ఉపాధ్యక్షుడు నారాయణగౌడ్, కార్యదర్శి సుబ్బారావు, డైరెక్టర్లు రాములు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలుఆకట్టుకున్నాయి.

ఘనంగా రాజశ్యామలాదేవి పూజలు

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎంఐజీకాలనీలోని పోచమ్మతల్లి ఆలయంలో శ్యామలాదేవి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పోచమ్మతల్లిని రాజశ్యామలాదేవీగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. నిత్యపూజలతో పాటు విశేష పుష్పార్చన, అభిషేకాలు జరిగాయి. పంచమిని పురస్కరించకుని అమ్మవారికి సహస్రనామార్చనలు, పుష్పార్చన చేశారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చనలు జరగగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ మహాపోషకుడు, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి పూజలు చేశారు.


రాజశ్యామల దేవి అవతారంతో దర్శనమిచ్చిన పోచమ్మతల్లి

శ్రీనివాసుడి కల్యాణం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కు కాలనీలో పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గుల్‌మొహర్‌పార్కు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.


బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ఘనంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డులో సెవెన్‌హిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఈఓ సత్యనారాయణ దాతల సమక్షంలో స్వామివారికి వెండి కవచం బహూకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కవచం అందించిన దాతలు ప్రసాద్, పద్మిని, బాలు, మంజుల, సాంబశివరావు, ఉషారాణి, ఉమశంకర్, సుజాత, నాయకులు కెఆర్‌కె రాజు, రాగప్రసాద్, రాజేందర్, శ్రీహరి, పద్మ, సాంబశివరెడ్డి, అప్పిరెడ్డి, కిరణ్‌కుమార్, శివ, సుజాత, నిఖిల్ పాల్గొన్నారు.


విద్యార్థులతో జెరిపేటి జైపాల్

విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలి

చందానగర్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అన్నారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని బన్సల్ క్లాసన్ పాఠశాల మదీనగూడ్ బ్రాంచ్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జైపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వసంతపంచమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు నైతిక విలువలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సురేష్, ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.


పార్టీలో చేరిన వారితో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

బీజేపీలో పలువురి చేరిక

గచ్చిబౌలి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి రోజురోజుకీ ఆదరణ పెరుగుతోందన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుమన్, మన్నే విష్ణు, మల్లేష్, జోగు, నరేష్, ఎల్లేష్, ప్రవీణ్‌కుమార్, వంశీ, చిన్న, దేవేష్, మోహన్, విష్ణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.


అద్భుత దృశ్యం

నగరంలోని హైటెక్ సిటీలో పువ్వుల నుంచి మకరందాన్ని ఆస్వాదిస్తున్న సన్‌బర్డ్. ఈ అద్భుత దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ తన కెమెరాలో బంధించారు.



చిన్నారులతో దైవజ్ఞశర్మ

ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నాట్యం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదారణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ అధ్యాత్మిక గురువు దైవజ్ఞశర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్ నాలుగవ సీజన్‌లో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్‌లోని రుహాని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దైవజ్ఞశర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు కూచిపూడి నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా దైవజ్ఞశర్మ మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీలోని చిన్నారులందరూ తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హైదర్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ హోలిస్టిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కమల ప్రసన్ననగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో కాలనీ వాసులతో కార్పొరేటర్ రోజాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు కార్డియాలజీ, 2డికో, ఈసీజీ, ఐ చెకప్, డెంటల్ చెకప్, జనరల్ చెకప్ నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ రోజాదేవి

నాడీ వ్యవస్థ మార్గాల అభివృద్ధికి బ్రెయిన్ ట్యాప్

టీ హబ్‌లో మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అనేక ఏళ్ల పరిశోధన తర్వాత బ్రెయిన్ ట్యాప్ మెదడును కొత్త నాడీ వ్యవస్థ మార్గాలను అభివృద్ధి చేయడానికి వినూత్న సాధనాన్ని రూపొందించామని బ్రెయిన్ ట్యాప్ (యూఎస్) వ్యవస్థాపకుడు, సహ సీఈవో డాక్టర్ ప్యాట్రిక్ పోర్టర్ అన్నారు. అత్యాధునిక మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీని హైదరాబాద్‌లోని టీ హబ్‌లో ఆదివారం రాత్రి కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్యాట్రిక్ పోర్టర్ మాట్లాడుతూ ఇది మానసిక సమతుల్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక మార్గంగా మారిందన్నారు. బ్రెయిన్ ట్యాప్ సాంకేతికత శాస్త్రీయ పరిశోధన ఆధారంగా రూపొందించామని తెలిపారు. ఇది విస్తృతమైన క్లినికల్ అధ్యయనాల ద్వారా పరీక్షించారని, పరిశోధనల ప్రకారం.. హృదయ స్పందన వ్యత్యాసం పెరగడం, నిద్ర నాణ్యత మెరుగుపడడం, పారాసింపథటిక్ నాడీ వ్యవస్థ క్రియాశీలత పెరగడం, ఒత్తిడి, ఆందోళన, చిరాకు తగ్గడం, మొత్తంగా మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలు గుర్తించినట్లు వివరించారు. మనస్సును కేంద్రీకరించడానికి, సంకల్పశక్తిని పెంపొందించడానికి, నిద్రను మెరుగుపరచడానికి, మానసిక అలసటను నివారించడానికి సహాయపడుతుందన్నారు. మెదడు ఫిట్‌నెస్ శక్తిని వినియోగించి మార్గనిర్దేశం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. బ్రెయిన్ ట్యాప్ మానసిక స్పష్టతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, సమగ్ర ఆరోగ్యానికి బ్రెయిన్ ట్యాప్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీఎంఓ సింథియా పోర్టర్, బ్రెయిన్ ట్యాప్ బోర్డు డైరెక్టర్ విశాల్ బైజాల్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ (బ్రెయిన్ ట్యాప్, యూఎస్) డాక్టర్ ఫ్రాన్సిస్కో సిద్రల్, నిర్వాణ న్యూరో ప్రైవేట్ లిమిటెడ్ (బ్రెయిన్ ట్యాప్, యూఎస్) సీటీఓ ఛయాల్ బైజాల్, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ (బ్రెయిన్ ట్యాప్, ఇండియా) హర్షిల్ మౌస్, న్యూరాలజిస్టు డాక్టర్ ఓం ప్రకాష్, మాజీ ఐపీఎస్, మాజీ డీజీ (జైలు) వీకే సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ సుభద్రా జలాలి, అపోలో ఆస్పత్రి ఫిజీషియన్ డాక్టర్ ఆశిష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారు సాంకేతికతను ప్రత్యక్షంగా లైవ్ డెమోలో వీక్షించారు.


టీ హబ్‌లో మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీ ఆవిష్కరణలో వైద్యులు, నిపుణులు

ముగిసిన టిగ్రేటేడ్ హెల్త్ నెట్‌వర్క్ సదస్సు

రాయదుర్గం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని టీహబ్ వేదికగా టీకన్సల్ట్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ నెట్‌వర్క్ సహకారంతో రెండు రోజుల పాటు జరిగిన సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో ప్రఖ్యాత వైద్యనిపుణులు, ప్రముఖులు పాల్గొని సమగ్ర వైద్యపరిష్కారాలు భవిష్యత్‌పై చర్చించారు. కార్యక్రమంలో ప్రముఖ నేచురోపతి నిపుణుడు మంతెన సత్యనారాయణ రాజుతో పాటు డివిస్ లాబోరేటరీస్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ దివి మధుసూదన్‌రావు, యశోద ఆస్పత్రి నుంచి డాక్టర్ కీర్తి, కేర్ ఆస్పత్రి డాక్టర్ నింద్రా అరుమగం, నిమ్స్ డాక్టర్ రమేష్ మార్తతో పాటు పలువురు వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ తెలుగులో మాట్లాడిన ప్రసంగాన్ని టీకన్సల్ట్ ఏఐ సాంకేతికత ద్వారా 60 దేశాల్లోని ప్రజలకు 13 భాషల్లో ప్రత్యక్ష అనువాదంతో అందించబడింది, మంతెన నిత్య జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్యంగా టెక్నోక్రాట్లు, అస్థిర షిఫ్ట్‌ల్లో పనిచేసే వారి కోసం ఆయన యోగా, మొలకలు, సమయానికి భోజనం వంటి ఆరోగ్య పద్ధతులను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైద్యనిపుణులు

చెరువుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణం

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఫిబ్రవరి2 (ఆంధ్రజ్యోతి): చెరువుల సుందరీకరణతో పరిసర కాలనీల వాసులకు ఆహ్లాదకరమైన వాతారణం సొంతం అవుతుందని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్‌చెరువు వాకింగ్‌ట్రాక్ సుందరీకరణ పనులను జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్, చెరువులోకి ప్రగతినగర్ డ్రైనేజీ నీరు రావడంతో పెరుకుపోతున్న వ్యర్థాలను తొలగించి, దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఫాగింగ్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. డివిజన్ పరిధిలోని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరం వాతావరణం అందించడంతో పాటు చెరువులు కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.


అంబీర్‌చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


నగరానికి తలమానికమైన అతిపెద్ద కేబుల్ బ్రిడ్జి, చుట్టూ హైటెక్ సిటీలోని ఐటీ కంపెనీలకు చెందిన అందమైన అద్దాల భవనాల మధ్య చూపరులను ఇట్టే ఆకట్టుకుంటోన్న దుర్గంచెరువు పరిసర ప్రాంతం.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాయదుర్గం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): టాటా ఏసీ వాహనాన్ని ఢీకొన్న బైక్ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. గచ్చిబౌలి ఎస్సై మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... వైజాగ్ ప్రాంతానికి చెందిన ప్రతిభ చందు(25) మసీదుబండలోని మెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో చందు బుల్లెట్ బైక్‌పై గచ్చిబౌలి వైపు నుంచి మసీదు బండ వైపు వెళ్తుండగా గచ్చిబౌలి స్టేడియం వద్దకు రాగానే టాటా ఏసీ వాహనం డ్రైవర్ సడెన్‌గా యూటర్న్ తీసున్నాడు. దీంతో చందు బైక్ వేగాంగా దూసుకువెళ్లి టాటా ఏసీ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చందు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డ్రైనేజీని శుభ్రం చేసిన సిబ్బంది

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మురుగు తిష్ట ...వెళ్లేదెట్టా? అని 'ఆంధ్రజ్యోతి'లో జనవరి 31న వచ్చిన కథనానికి జల మండలి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో మ్యాన్‌హోల్ నుంచి నిత్యం డ్రైనేజీ పొంగుతుంది. ఆదివారం గల్పర్‌తో డ్రైనేజీలో పేరుకుపోయిన మట్టిని తొలగించారు. శాశ్వతంగా మురుగు పొంగకుండా, పగిలిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గల్పర్‌తో శుభ్రం చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ లోపల ఇటుకలు పైపుల మధ్యలో పడుతున్నాయి. దీంతో డ్రైనేజీ పొంగుతుందని, అధికారులు స్పందించి, మ్యాన్‌హోల్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మురుగు నీటి పైప్‌లైన్‌ను శుభ్రం చేస్తున్న గల్పర్

ఎడాపెడా చలాన్ల మోత

- గొల్లుమంటున్న వాహనదారులు
- పార్కింగ్‌కు స్థలం కేటాయించని పోలీసులు
- ట్రాఫిక్‌ను పట్టించుకోని పరిస్థితి

షాపూర్‌నగర్, 2 ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సౌకర్యాలు కల్పించకుండా ట్రాఫిక్ చలాన్లు బాదుడులోనే ట్రాఫిక్ పోలీసులు ఉత్సాహం చూపుతున్నారు. చలాన్లు విధించేముందు వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాంటిది ఏమి లేకుండానే చలాన్ల బాదుడే పనిగా పెట్టుకున్నారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్కింగ్‌కు ప్రదేశాలు లేనే లేవు. షాపూర్‌నగర్, చింతల్, ఐడీపీఎల్, గాజులరామారం, సూరారం, సుచిత్ర సెంటర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల పారిశ్రామికవాడ అనేక ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు నిలిపేందుకు పార్కింగ్‌కు సదుపాయాలు లేవు. ప్రధాన రహదారి పక్కనే ఫుట్‌పాత్‌లు నిర్మించారు. వీటిపక్కనే వ్యాపార సముదాయాలు ఉండటంతో వినియోగదారుడు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక రోడ్డు పక్కనే నిలపాల్సి వస్తోంది.





జీడిమెట్ల బస్సుడిపో ఎదురు రోడ్డులో కార్ల పార్కింగ్, ఉషాముళ్ళపూడి ఆసుపత్రి పక్కరోడ్డులో వాహనాల పార్కింగ్



మల్లారెడ్డి ఆసుపత్రి ముందు పార్కింగ్ చేసిన వాహనాలు

ఆయా వాణిజ్య సముదాయాలకు పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాణిజ్య సముదాయాలకు విధిగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలని నిబంధనలను విధించే ప్రయత్నమూ చేయడంలేదు. అవసరాల నిమిత్త ఆయా షాపుల ముందు పార్కింగ్ చేసిన వాహనాలకు చలాన్ల బాదుడు తీవ్రతరం చేశారు. అలాంటప్పుడు షాపులకు వచ్చినవారు వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేస్తారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

రోడ్లపైనే పార్కింగ్

పారిశ్రామికవాడల్లో దాదాపు అన్ని కంపెనీల ముందే వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. పోలీసులు వీటిని పట్టించుకోరు. అలాగే షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్లను కబ్జాచేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జగద్గిరిగుట్ట, గాజులరామారం రోడ్డు, షాపూర్‌నగర్, సూరారం రోడ్డు, సుచిత్రరోడ్లు సాయంత్రం అయితే చాలు వైన్స్‌షాపుల ముందు ద్విచక్ర వాహనాలతో కిటకిట లాడుతుంది. ఇలాంటి ప్రదేశాల్లో ట్రాఫిక్ రూల్స్ ఉండవు. దీని వెనుక మతలబు ఏమిటో ట్రాఫిక్ పోలీసులకే తెలియాలి. చలాన్లు విధించడమే విధిగా పెట్టుకున్న పోలీసులు వాహనదారులకు సౌకర్యాలు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చలాన్లు విధించే ముందు పార్కింగ్ వసతులను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చలాన్లు వేయడమేనా?

కొందరు నో పార్కింగ్ బోర్డులను తొలగించి పార్కింగ్ స్థలంలా మార్చుకొంటే పట్టించుకోని పోలీసులు సామాన్యులపై మాత్రం చలాన్ల మోత మోగిస్తున్నారు. సూరారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ముందు గతంలో పోలీసులు నో పార్కింగ్ బోర్డులు పెట్టారు. వీటిని తొలగించి ఆసుపత్రి యాజమాన్యం పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకొంటున్నారు. వీటిపై చర్యలు తీసుకోని పోలీసులు అత్యవసరంపై రోడ్డు పక్కన వాహనం నిలిపితే చలాన్లు రాసేస్తున్నారు. నెలవారి టార్గెట్లు పూర్తిచేసేందుకు కొందరిని వదిలేస్తూ, మరికొందరికి చలాన్లు రాయడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కానీ చలాన్లు రాసేముందు అక్కడ నెలకొన్న పరిస్థితులను కూడా దృష్టిలో పెట్టుకొని చలాన్‌లు విధిస్తే మంచిది.

ఐదు నిమిషాలు నిలిపినందుకే చలానా



గాజులరామారం ప్రధాన రహదారి పక్కన ఓ షాపు ముందు ఫుట్‌పాత్‌కి, రోడ్డుపై ఉన్న తెల్లగీతకు మధ్యలో ద్విచక్రవాహనం పార్కింగ్ చేసినందుకు చలానా విధించారు. వాహనం షాపుకి రోడ్డుకు మధ్యలో ఫుట్‌పాత్ ఉండటంతో అక్కడ నిలపాల్సి వచ్చింది. ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్ లేదు. అయినా చలాన వేశారు. - యాదగిరి, వాహనదారుడు

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయాల ఆవరణలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై సమస్యలపై ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామని ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసిన బాలాజీ లే-అవుట్ వాసులు

ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తా : మాజీ ఎమ్మెల్యే

గాజులరామారం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్ బాలాజీ లే-అవుట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం గాజులరామారంలోని చిత్తారమ్మదేవి ఆలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించి, సమస్యలను వివరించారు. శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ లే-అవుట్ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

షాపూర్‌నగర్‌లో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ నూతన డైరీని ఆదివారం షాపూర్‌నగర్‌లోని శ్రీశైలంగౌడ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం రోజువారీ కార్యాచరణలో భాగంగా పలు కాలనీలు, బస్తీలకు చెందిన నాయకులు, సంక్షేమసంఘం సభ్యులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులు దాసరి రవీందర్, కార్యదర్శి కురుమూర్తి, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి

కాంగ్రెస్ ధర్నాలో కుత్బుల్లాపూర్ నాయకులు

దుండిగల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపి, నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌లు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌తో పాటు పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

పని కోసం ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యం

గాజులరామారం ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కంపెనీలో పని చేసేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం, రామగిరి గ్రామానికి చెందిన రష్మీ ఆనంద్ (26)కు అమ్మోయో ఆనంద్‌తో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. అయితే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో సూరారం పాండుబస్తీ సాయిబాబానగర్‌లో నివాసం ఉంటున్న అన్న రాజమాలి ఇంటికి రష్మీ ఆనంద్ గత నెల వచ్చింది. అయితే వాళ్ల అమ్మతో కలిసి జీడిమెట్ల పారిశ్రామికవాడలో ప్రైవేట్ కంపెనీలో పనికి వెళ్తుంది. జనవరి 30న పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో అన్న రాజమాలి చుట్టుపక్కల ఆరాతీసినా, సొంత గ్రామంలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



రష్మీ(ఫైల్)



ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్, సిబ్బంది

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన

- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు

గాజులరామారం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రమాదాలను నియంత్రించేందుకు వాహనదారులు, డ్రైవర్లు, కాలేజీ విద్యార్థులకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇప్పటికే 110వరకు రద్దీ ప్రాంతాలు, ప్రధాన చౌరస్తాలు, ప్రైవేట్ కాలేజీలు, ఆటోస్టాండ్‌లు, లేబర్ అడ్డాల్లో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు ప్రమాదాలు స్పాట్లు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు చేపట్టేందుకు రోడ్డు పక్కన హెచ్చరిక బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్న ప్రమాదాలను గురించా వివరిస్తూ, హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.



నిరసన తెలుపుతున్న ఎన్ఎస్‌యూఐ నేతలు

బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి గొల్ల జాన్

షాపూర్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం శోచనీయమని తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి గొల్ల జాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూరకపోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరుగలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీలేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

- దుండిగల్ కమిషనర్

దుండిగల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి కొనసాగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ పరిశీలించారు. సిబ్బంది హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకుంటున్న విధానాన్ని పరిశీలించారు.

సిబ్బందితో కలిసి పలు వీధుల్లో పర్యటించి, చెత్త సేకరించే విధానాన్ని గమనించారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, స్వచ్ఛ ఆటోల ద్వారా తరలించాలని సిబ్బందికి తెలియజేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. ప్రధానంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేలా ప్రత్యేకంగా టీమ్‌లను నియమించి, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉదయాన్నే హైవే మెయిన్ రోడ్డులో స్వీపింగ్ మిషన్స్‌తో ఇరు వైపులా ఉన్నటువంటి మట్టిని తొలగించాలని, పారిశుధ్య సిబ్బంది పీపీటీ కిట్లు, చేతికి గ్లౌజ్‌లు, ముఖానికి మాస్కు, కాళ్లకి షూ, రేడియమ్ స్టిక్కర్ ఉన్న జాకెట్‌ను ధరించాలని పలు సూచనలు చేశారు. ప్రతీరోజు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని, సిబ్బంది ఉదయం 5 గంటల వరకు డ్యూటీలో ఉండేలా చూడాలని సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ సాద్విక్, శానిటైరీ ఇన్‌స్పెక్టర్ రామచందర్, జవాన్‌లు ఉన్నారు.



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయులు ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయులందరూ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని, తమ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, రమచంద్రం, గోపాల్ కృష్ణ, ఆశారాణి, మోహన్‌రెడ్డిలను శాలువాతో సత్కరించి, మెమెంటోలను విద్యార్థులు అందజేశారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతి పత్రం అందజేస్తున్న కాలనీల ప్రజలు

కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీని కలిసి పలు సమస్యలను విన్నవించారు. మీ సమస్యల పరిష్కారానికే పని చేస్తున్నామని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మరో కార్యక్రమంలో

దుండిగల్ మున్సిపాలిటీ, దుండిగల్ గ్రామంలో కొనసాగనున్న ప్రీమియర్ లీగ్‌ను బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. ప్రతీ రోజు ఒక గంట సమయాన్ని క్రీడలకు కేటాయించి, పలు క్రీడల్లో కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ క్రీడల ప్రారంభోత్సవంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ కృష్ణ, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎంపీటీసీ మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు రవి, యువకులు ఉన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయించాలి

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పేరుతో కాలనీలు, బస్తీల్లో సీసీరోడ్ల నిర్మాణానికి తవ్వి డ్రైనేజీ పైపులైనులు వేసిన అనంతరం ప్యాచ్‌వర్కులను వదిలేశారు. మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా చేయడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోడ్లను తవ్వి పైపులైనులు వేశారు. అనంతరం ఎన్నికల కోడ్ పేరుతో పనులను ఆపేశారు. రాత్రివేళ ఈ దారి వెంట వచ్చేవారు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



హెచ్ఏఎల్‌కాలనీలోని నాలుగో రోడ్డు దుస్థితి



మార్కండేయనగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డు



నిరసన

కేంద్రం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంతో గండిమైసమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన నాయకులు, కార్యకర్తలు

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)

కనకదుర్గమ్మపై పాట ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): హాస్య బ్రహ్మగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ పాత్రికేయుడు శంకర నారాయణ కనకదుర్గమ్మపై విశేషమైన భక్తితో వీనుల విందైన చక్కటి పాటను రాశారని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అన్నారు. ఇదే కాకుండా శంకర నారాయణ అనేకమంది దేవుళ్ల మీద 35 శతకాలు రాశారన్నారు. శంకరనారాయణ కనకదుర్గమ్మ మీద రాసిన పాట ఆడియో సీడీని త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

జనార్దనమూర్తి మాట్లాడుతూ, ఈ పాటకు పాటల రచయిత, స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరకల్పన చేసి అద్భుతంగా గానం చేశారని అభినందించారు. శంకరనారాయణ మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అంటే తనకు ప్రత్యేకమైన భక్తి ప్రపత్తులున్నాయన్నారు. పాటను మనస్సుకు హత్తుకునేలా రాయారావు విశ్వేశ్వర్‌రావు స్వరపరచి భక్తి పరవశం పొందేట్లు గానం చేశారన్నారు. ఇందుకు దోర్బల లిఖిత్ మంచి సంగీతం అందించారన్నారు. కార్యక్రమంలో గుండవ రఘు గీతాదేవి, పేరి అన్నపూర్ణ, శ్రీరామ్ పాల్గొన్నారు.



ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న జనార్దనమూర్తి, శంకరనారాయణ తదితరులు

బడ్జెట్‌పై సీపీఐ నిరసన

జీడిమెట్ల, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు, కార్మికులకు, నిరుద్యోగులకు ఉపయోగం లేదని కుత్బుల్లాపూర్ సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోలేదని, నిరుద్యోగుల సమస్యలపై ఏమాత్రం ప్రకటన లేదని అన్నారు. కేవలం ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగుల ఓట్లు పొందటానికి 12లక్షల లోపు వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు నిర్ణయం తీసుకున్నారన్నారు. తెలంగాణలోని ఎనిమిదిమంది బీజేపీ ఎంపీలు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. గతంలో చెప్పిన విధంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం, మూసీ ప్రాజెక్టు సుందరీకరణ, మెట్రో కారిడార్, రీజినల్ రింగ్‌రోడ్‌కు నిధులు తీసుకురావాలని లేకపోతే సన్యాసం పుచ్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, దుర్గయ్య, సదానంద్, సహదేవరెడ్డి, అరవింద్, ఇమామ్, కొండన్న, ప్రభాకర్,నాగేష్‌చారి, శ్రీనివాస్ చారి, చింటూ పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలు

జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి 54వ బ్రహ్మోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. 4వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనారాధన, స్వస్తిపుణ్యాహవాచనం, రక్షబంధనం, వేదపారాయణం కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు.

- జీడిమెట్ల(ఆంధ్రజ్యోతి)